సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 21 డిసెంబర్ 2024 5 పేజీలు

### విద్యార్థులు వందకు వంద శాతం

# ఉత్తీర్ణత సాధించాలి

### - గాంధారి మండలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యటన

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ఈ విద్యా సంవత్సరంలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం గాంధారి మండలం పోతంగల్ కలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, అంగన్వాడీ కేంద్రం, గాంధారి లో నర్సరీ లను కలెక్టర్ సందర్శించారు. తొలుత పోతంగల్ కలాన్ హైస్కూల్ లోని కిచెన్ లో వంటలను, స్టోర్ రూమ్ లోని బియ్యం లను పరిశీలిం చారు. అనంతరం 10 వ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థుల విద్యాభ్యాసం పై ఆరా తీశారు. ఈ విద్య సంవత్సర ంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, 10/10 జిపిఎ సాధించాలని విద్యార్థులకు తెలిపారు. చదువుతో పాటు ఇతర అంశాలకు సంబంధిం చిన విషయ పరిజ్ఞానం తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు (మిగతా 2లో)



### మార్కెట్ యార్డులో

# ప్రైవేటు వ్యక్తుల ఆగడాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రైవేటు వ్యక్తుల ఆగడాలు పెరిగి పోయాయి. స్థానికంగా బంగారు దుకాణం నిర్వహిస్తూ పాత జాతీయ రహదారి పక్కన ఉన్న తన సొంత భవనాన్ని కూల్చివేసి నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాడు. ఇందులో భాగంగా కూల్చిన సామాగ్రిని, మట్టిని, రాళ్లను స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో పెద్ద ఎత్తున డంపు చేయడంతో మార్కెట్ కమిటీ గోడౌన్ పాక్షికంగా కూలిపోయిం ది. రాత్రికి రాత్రి భవనాన్ని కూల్చివేసి పెద్ద ఎత్తున కంకర ను మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో సిబ్బంది పర్మిషన్ తీసుకోకుండా పోయడంతో విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ సిబ్బంది విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజుకు వివరించగా శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు పాలకవర్గ సభ్యులు వచ్చి పరిశీలించి సంబంధిత వ్యక్తికి ఫోన్ చేయగా మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల దురుసుగా మాట్లాడారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు మార్కెట్ కమిటీ కార్యనిర్వాహణా ధికారిని సంప్రదించకుండా ఇష్టానుసారంగా మట్టిని పోయడం వల్ల లక్షలాది విలువచేసే గోడౌన్ కూలిపోయే స్థితికి చేరుకు ందని, వెంటనే సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మరోవైపు సంబంధిత వ్యక్తి మార్కెట్ కమిటీ పక్కన ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ గద్దెను ధ్వంసం చేసి అడ్డుగా కంకర పోయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా సంబంధిత వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామపంచా యతీ కార్యదర్శి పర్మిషన్ లేకుండా నూతన నిర్మాణం చేపట్టిన పనులను నిలిపివేయించారు. సంబంధిత వ్యక్తి వెంటనే అక్కడ జరిగిన నష్టాన్ని భరించాలని, పర్మిషన్ వచ్చేవరకు భవన నిర్మాణాన్ని చేపట్టవద్దని ఆదేశించడంతో పనులు (మిగతా 2లో)

### మాతాశిశు సంరక్షణ, క్రిటికల్ కేర్

# యూనిట్ ను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మాతాశిశు సంరక్షణ (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సుమారు 38.75 కోట్ల రూపాయలను వెచ్చిస్తూ అన్ని హంగు లతో అందుబాటులోకి తెచ్చిన ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్ లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ నెల 22న లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఎంసీహెచ్ భవన (మిగతా 2లో)



### యాసంగికి విరివిగా

# పంట రుణాలు పంపిణీ చేయాలి

### - జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి ప్రస్తుత యాసంగి సీజన్లో పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత యాసంగిలో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ ఏడాది ఖరీఫ్ లో రూ. 2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ. 2285.25 కోట్లు పంపిణీ చేసి 86.56 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. యాసంగిలో రూ.176 2.74 కోట్ల రుణ పంపిణీ (మిగతా 2లో)




# తుపాకీతో పట్టుబడ్డ నిందితుడు..

### - అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

నగరంలో ఓ నిందితుడు తుపాకీతో పట్టు బడిన ఘటన కలకలం రేపింది. నాందేడ్‌కు చెందిన హరి అలియాస్ హరియా అనే నిందితుడు నిజామాబాద్‌కు వస్తుండగా.. గురువారం రాత్రి రైల్వే స్టేషన్‌లో పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి కంట్రీ మేడ్ తుపాకీతో పాటు (మిగతా 2లో)



# ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు

## మతసామరస్యానికి ప్రతీకగా ప్రెస్ క్లబ్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు అభినందనీయం.. - నూడ ఛైర్మెన్ కేశ వేణు

**సూర్య ఇందూర్**



ఏసు ప్రభువు బోధనలు ఆయన చూపిన శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనమనే గొప్ప లక్షణాలు ఎప్పటికీ అనుసరణీయమని నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సపోజ్ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూడ ఛైర్మెన్ కేశ వేణు మాట్లాడుతూ..క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాలో క్రైస్తవులకు సపోజ్ క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని తెలిపారు.రాష్ట్రంలో సెక్యులర్(మత సంబంధం లేని) ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడుకుంటూ, పరిపాలన పారదర్శకంగా, ప్రజాస్వామికంగా తెలంగాణ రాష్ట్రంలో సాగుతుందని పేర్కొన్నారు. క్రిష్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సహాలతో క్రిస్మసన్ను జరుపుకోవాలనీ, క్రీస్తు మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధి కోసం అందరు పాటుపడాలని సూచించారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఆయన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రెస్ క్లబ్లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు జరపడం జరిగిందన్నారు. కుల, మతాలకతీతంగా అన్ని పండగలను ప్రతి సంవత్సరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబ్బాద్ సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ప్రకాష్, తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జకర్యా ఆనంద్, ప్రధాన కార్యదర్శి డానియల్, కోశాధికారి జాన్ బనియన్, సపోజ్ క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. సపోజ్ క్రిస్మస్ వేడుకలపై క్లుప్తంగా వివరించారు. సిఎస్ ఐ చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో పాటలు ఆలపించడంతో ప్రతి ఒక్కరిని అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నుడా చైర్మన్ కేశవ వేణు తో పాస్టర్లు, జర్నలిస్టుల మధ్యలో సపోస్ క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబర్షాలను ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, నగర జర్నలిస్టులు, సదానంద్, రవి, అనంథ్పాల్, రాజేశ్వర్, రాజ్ కుమార్, రాజు, జైపాల్, జాక్సన్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు నగర జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు మంత్రి పదవి
## రావాలని కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర


**సూర్య, లింగంపేట్**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి విస్తరణలో మంత్రి పదవి రావాలని కోరుతూ లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేశారు.లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపేట్ మండల కేంద్రంలోని రామాలయ మందిరం నుండి మత్తడి పోచమ్మ ఆలయం వరకు పాదయాత్ర చేశారు.మత్తడి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని నూట ఒక కొబ్బరికాయలు కొట్టారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం రవి

**సూర్య, భీమ్‌గల్**




భీమ్‌గల్ బి.ఆర్.ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు నీలం రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతోబీఆర్ఎస్ యూత్ నాయకులు నరేష్, రాజు, సీహెచ్ రాకేష్, బిట్టు,సురేష్, మహేష్, మజ్జు, అక్రం మరికొంత మంది ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వములో ప్రజాపాలనలో, ప్రజా సేవలో పాలుపంచుకోవడానికి కాంగ్రెస్ పార్టిలో చేరిన వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలం రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన పాలన ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన జరుగుతుందని, బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మనసున్న నాయకుడిగా పేరు సంపాదించారని ఆయన నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, టౌన్ అధ్యక్షుడు నర్సయ్య,కన్నె సురేందర్,మల్లెల లక్ష్మణ్, అనంతరావ్, , సాయిబాబా,పల్లె శేఖర్, కోరాడి లింబాద్రి, పొల్సాని రంజిత్ ,ఇక్రంకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనీమియా బాధితురాలికి
## సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత


**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రాజేశ్వరి (42) అనీమియా వ్యాధితో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో ఆర్గొండ గ్రామానికి చెందిన రాజశేఖర్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి బి పాజిటివ్ రక్తాన్ని ఆరవసారి కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా కామారెడ్డి రక్తదాతలు సంవత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అలాంటి రక్తదాతల్లో రాజశేఖర్ ఒకరని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రాజశేఖరకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ ఒగుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. ప్రపంచంలో డబ్బు లేకుండా చేయగలిగే అత్యంత విలువైన సహాయం రక్తదానం మాత్రమే అని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

## షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, భీమ్‌గల్**



షాప్ లో పని చేస్తున్న యువకుడుతో పాటు ఆమె తల్లిని దూషించిన షాప్ యజమాని పై చర్యలు తీసుకోవాలని దళిత ఐక్య సంఘటన జిల్లా అధ్యక్షులు సావెల్ గంగారాం డిమాండ్ చేశారు. శుక్రవారం భీమ్‌గల్ లో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. షాప్ లో పని చేస్తున్న దళిత యువకుడుతో పాటు ఆమె తల్లిని ఇంటికి పిలిపించుకుని షాప్ యజమాని దాడి చేయడం జరిగిందన్నారు. దాడి విషయం డిసెంబర్ 3న జరిగిందని చర్యలు తీసుకోవాలని కోరుతూ డిసెంబర్ 4న బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చి 20 రోజులు అవుతున్నా పోలీసులు సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించడం తప్పా, కేసు నమోదు చేయడంలేదన్నారు. దళిత యువకుడు, ఆమె తల్లి పై దాడి చేసిన కేసు లో వెంటనే షాప్ యజమాని పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో భీమ్‌గల్ బంద్ కు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో దళిత ఐక్య సంఘటన నాయకులు పులి సాయిరాం, గడాల ప్రసాద్, రాజ్ కుమార్, కూనే రమేష్, మేకల శ్రీనివాస్, అనిల్ తదితరులు ఉన్నారు.

## రసాయన శాస్త్రం బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య రెంజల్**

మండలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలం కళాశాలలో రసాయన శాస్త్రం బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అర్షియా నజమా తెలిపారు. మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రసాయన శాస్త్రం బోధించేందుకై ఆసక్తి గల వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎమ్మెస్సీ ( కెమిస్ట్రీ ) మరియు బీఈడీ కలిగిన వారు పూర్తి బయోడేటా, ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్**



విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచించారు. రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు.బాలికల వసతి గృహములో,బీసీ వసతి గృహములోని విద్యార్థులకు మెనూ సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. బియ్యాన్ని, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల, వసతి గృహాల విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### పిల్లలను పట్టించుకోని
## వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి
### - ఎఐఎస్ఎఫ్ డిమాండ్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా పెద్ద కొడంగల్ మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్. ఎస్సీ బాలుర హాస్టల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు బహుదూర్ సింగ్ జగన్ గురువారం రాత్రి నుండి కడుపునొప్పితో బాధపడుతున్న వార్డెన్ పట్టించుకోలేదని అనేకసార్లు అన్నము ఉడకలేక నాసిరకమైన కూరగాయలు పెట్టడం వలన విద్యార్థులకు అవస్థకు గురయ్యారు దీనికి బాధ్యులైన రాజేందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలనిఏ ఎస్ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్లో నాణ్యమైన కూరగాయలు బియ్యము మంచునూనె ఇవ్వాలని ఒకపక్క హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన ప్రభుత్వం నాణ్యతలేని నిల్వ ఉన్న బియ్యాన్ని కూరగాయలను విద్యార్థులకు పెట్టడం సరైంది కాదని ఆయన అన్నారు.. ఒకపక్క పెద్దలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు నాణ్యమైన భోజనం పెట్టుతున్నారని ప్రచారం నిర్వహించుకుంటున్న వారు స్పందించగలరని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. ఇలాంటిఘటనలు మరోసారి పునరావృత్తం అయితే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, జస్వంత్,రాజు,స్వాతిక్, రవి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**సూర్య - నవీపేట్**



మండలంలోని అభంగపట్నం, స్టేషన్ ఏరియా గ్రామాలలో పర్యటించి సభ్యత్వం నమోదు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల ప్రధాన కార్యదర్శి మంత్రి రాజేందర్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని. బిజెపి కుటుంబ సభ్యులందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని స్థానికంగా బలంగా ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు బండారు రాజశేఖర్, భానుగౌడ్, వీరేందర్ పాల్గొన్నారు.

## పోల్కంపేటలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో సర్వే కొనసాగుతున్నట్లు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి అశ్వక్ తెలిపారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు వారి ఇంటి వద్ద ఉండాలన్నారు. మోకాపైకి వచ్చి సర్వే వివరాలు నమోదు చేస్తామన్నారు.సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.వీరి వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

# కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం సరికాదు


**సూర్య, భీమ్‌గల్**




రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ పై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బంది పెట్టడం సరికాదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి ఏదో రకంగా కేసులో ఇరికించి జైల్లో పెట్టాలని చూస్తున్నది. అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ అని అధికారులను అరెస్టు చేసి దాని వెనుక కేటీఆర్ ఉన్నారని నిరూపించాలనే ప్రయత్నం చేసి తప్పు లేదని తేలి విఫలమయ్యారు. తర్వాత జన్వాడ ఫామ్ హౌస్ అని ఎన్నికల ముందు కాంగ్రెస్ దుష్ప్రచారం చేసింది. ఫామ్ హౌస్ నాది కాదు అని ఎన్నిసార్లు కేటీఆర్ విన్నవించిన కూల్చి వేయాల్సిందే అని ప్రభుత్వం హడావిడి చేసింది అందులో కూడా విఫలమైంది. జన్వాడాలోని కేటీఆర్ బావమరిది రాజ్ పాకల ఇంట్లో రేవ్ పార్టీ అని చిత్రీకరించి అర్ధరాత్రి పోలీసులు డ్రగ్స్ దొరికాయిని, విదేశీ మద్యాన్ని పట్టుకున్నామని, క్యాసినో పరికరాలు ఉన్నాయని, చిత్ర విచిత్ర ప్రచారాలు చేసి చివరకు విదేశీ మద్యం పేరు చెప్పితూతు మంత్రంగా కేసు నమోదు చేయడం జరిగింది. చివరకు హైడ్రా పేరిట నాగార్జున ఎన్ కన్వెన్షన్ను కూల్చివేశారు. నిర్మాణం అక్రమమని నాగర్జున నిజమని ప్రభుత్వం వాదించుకున్నారు. తర్వాత ఒక ఆడ మంత్రి కొండ సురేఖతో నాగార్జున కుటుంబాన్ని ఇటు కేటీఆర్ పరువు తీయాలని ప్రయత్నం చేశారు. లగచర్ల రైతులు ఫార్మసిటికీ భూసేకరణ అడ్డుకొని అధికారులపై దాడి చేస్తే రైతుల వెనుక కేటీఆర్ ఉన్నారని ఆ ప్రయత్నంలో కూడా విపులమయ్యారు. ఏ రకంగా చూసిన కేటీఆర్ తప్పు లేదని తెలిసి చివరకు ఫార్ములా ఈ రేస్ లో అవకతవకలు జరిగాయని ఇప్పుడు తప్పుడు కేసులు పెట్టడం జరిగింది. అక్రమ కేసులు ఎదుర్కోవడం మాకేం కొత్త కాదు ఉద్యమంలో ఇలాగే అక్రమ కేసులు పెట్టి అప్పుడు ఇరికిచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమాన్ని ఆంధ్ర పాలకుల దగ్గర తాకట్టు పెట్టిన అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడం చూస్తున్నది ఇప్పటి కాంగ్రెస్ పార్టీ. తగిన సమయంలో ప్రజలే మీకు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, మాజీ జడ్పిటిసి చౌటుపల్లి రవి, భీమ్‌గల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నాల బాల భగత్, జిల్లా మాజీ కోఆప్షన్ ఎం.ఎ మోయిజ్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామచందర్ గౌడ్, కౌన్సిలర్లు జోగన్పల్లి సతీష్ గౌడ్, బొదిరె నర్సయ్య, మూత లింబాద్రి, నాయకులు చిన్నోళ్ల రాజేశ్వర్, రెహమాన్, భూక్య రాజు నాయక్, భూక్య సంతోష్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు వీరేశం కుమార్తె వివాహం కామారెడ్డి పట్టణానికి చెందినబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అర్కల ప్రభాకర్ సోదరుని కుమారునితో శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్పీ గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ సీనియర్ నాయకులు నల్లవెల్లి అశోక్, పిప్పిరి ఆంజనేయులు, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, సీనియర్ నాయకుడు జూకంటి మోహన్ రెడ్డి, అంబల్ల మల్లేశం, కృష్ణమూర్తి, రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అవమానించడం మీ గొప్పతనమా!

**సూర్య మోర్తాడ్**



ఈనెల 17న రాజ్యసభలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగం పై ఒకవైపు చర్చ జరుపుతుండగా కేంద్ర హోంమంత్రి అమీత్ షా కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచినట్లు అనుచిత వ్యాఖ్యలు చేసి వారి గొప్పతనాన్ని నిరూపించుకున్నారని బిఎస్పి, దళిత సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విమర్శించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. అమీత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు వ్యక్తం చేశారు . రాస్తారోకో అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు అరగంట సేపు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో దళిత సంఘం నాయకులు మాట్లాడారు. ఒకవైపు రాజ్యాంగాన్ని గౌరవిస్తూనే మరోవైపు వారి మనసులో ఉన్న వక్రబుద్ధిని చాటుకున్నారన్నారు. కేంద్రంలో మా ప్రభుత్వం ఉంది కదా అని నోటికొచ్చినట్లు మాట్లాడితే సమయం వచ్చినప్పుడు సరైన జవాబు ఇవ్వడానికి బహుజన సమాజం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఏదో రాజకీయంగా లబ్ది పొందాలని ఉద్దేశంతో డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని బిజెపి పెద్దలపై మండిపడ్డారు. రాజ్యసభలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలన్నారు. అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఇట్టి వ్యాఖ్యలకు పరివసానం తొందరలోనే చవిచూస్తారని హెచ్చరించారు. భారతదేశంలో తలెత్తుతున్న ఎన్నో సమస్యలపై ధారాళంగా మాట్లాడి వాటి పరిష్కారానికి మార్గం నిర్దేశం చూపే మేధావులుగా చెప్పుకునే వీరు ఇలా అవమానించడం ఎంత మట్టుకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామానికి చేందిన రామయ్య గారి భార్య రాజవ్వ అనారోగ్యంతో బాధప డుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నం దున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల షబ్బీర్ అలీకి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్‌తో మాట్లాడి రామయ్య భార్య రాజవ్వ గారికి ప్రభుత్వం తరపు నుండి చికిత్సనిమిత్తం2,50,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి రామయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**సూర్య, భీమ్‌గల్**



గత రెండు రోజుల కిందట పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో నిరసనలు, దిష్టి బొమ్మ దగ్ధాలు కొనసాగుతూనే ఉంటాయని భీమ్‌గల్ మండల దళిత ఐక్య సంఘటన మండల అధ్యక్షుడు గడాల ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అంబేద్కర్ పేరు ను కీర్తిస్తుంటే భారతదేశ ఒక కేంద్రమంత్రి పదవిలో ఉండి పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ప్రతి గ్రామ గ్రామము నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని లేవనెత్తే దిశగా ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉదృతం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా వాఖ్యలను ఖండించారు . బీజేపీ అంబేద్కర్ దేవుడని ఒక వైపు కొలుస్తా ఉంటే అదే బీజేపీ పార్టీ కి చెందిన కేంద్ర మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అమీత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భీమ్‌గల్ బస్టాండ్ నుండి బడా భీమ్‌గల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన ను తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు రాజేందర్, శ్రీనివాస్, సునీల్, జేజే.నర్సయ్య, పర్స అనంతరావు, రమేష్, రతన్, అనిల్, గంగాధర్ అన్ని గ్రామాల దళిత యువ నాయకులు ఇతర దళిత సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

**- కలెక్టర్ కార్యాలయం ముందు ఏఎన్ఎంల నిరసన**

**సూర్య కామారెడ్డి 01**



వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండానే రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారంతెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకురాలు లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య సంఘాల పోరాట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఎన్ఎంలు చేపట్టిన 48 గంటల నిరసన లో భాగంగా నిరసన తెలుపడం జరిగిందన్నారు. వైద్యారోగ్య శాఖలో కాం ట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 ఏళ్ల నుంచి రెగ్యులర్ కాకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆ కమిటీ రిపోర్ట్ లేకుండా రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యమేంటని ప్రశ్నించారు. రాత పరీక్షను వాయిదా వేయకపోతే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కాగా, శిబిరంలోనే రాత్రి నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, సవిత, లక్ష్మి, ఆర్సియా, దీవెన, స్వరూప, మౌనిక, కవిత, సంధ్యారాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**- ఏఎంసీ చైర్మన్**

**సూర్య బిక్కనూర్**



మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయిలో కృషి చేయాలని, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు చెప్పారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీరామ్ వెంకటేష్‌ను ఆయన శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకుడుఅంకం రాజు ఉన్నారు

## తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెలను కలిసిన కళాకారుడు మహేందర్

**సూర్య, లింగంపేట్**



తెలంగాణ సాంస్కృత సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల ను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు ఆకుల మహేందర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. లింగంపేట్ మండలంలోని భవాని పేట్ గ్రామా నికి చెందిన కళాకారుడు మహేందర్ హైదరాబాద్ మాదాపూర్ లోని తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యాలయంలో ఆమెను కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న, విద్యార్థిని విద్యా ర్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని తహశీల్దార్ అల్లం మహేందర్ కుమార్ సూచించారు. శుక్ర వారం పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను , హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థి నులకు హాస్టళ్లలో ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించా లని అధికారులను ఆదేశించారు, అనంతరం హాస్టల్లో ఉంటున్న విద్యారు లతో మాట్లాడారు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఫోన్ చేయాలని విద్యార్థులకు పలు సూచన చేశారు, ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ, తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని అరుగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి అపర్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో నివాసి సమస్యలు, ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. సర్వే వేగవంతంగా పూర్తి చేసి నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సర్వే బృందం సభ్యులు. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ రెస్ తో కేటీఆర్ హైదరాబాద్ ఖ్యాతిని పెంచాడు

**- ఫార్ములా ఈ రేసు లో ఎలాంటి అవకతవకులు జరగలేదు.**

**- రూ.700 కోట్ల రూపాయలు రాష్ట్రానికి ఆదాయం వచ్చింది.**

**- కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేయడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడు..**

**- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.**

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**




ఫార్ములా ఈ రెస్ తో కేటీఆర్ హైదరాబాద్ ఖ్యాతిని పెంచాడని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆయన శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. ఫార్ములా ఈ రేసు లో ఎలాంటి అవకతవకులు జరగలేదని,రాష్ట్రానికి రూ.700 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లో పరిపాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. కేసిఆర్ కుటుంబం పై రేవంత్ రెడ్డి కక్ష్య సాదింపు చర్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిక వేళా ప్రజలకు ఇచ్చిన హామీల నుండి తప్పించుకోవడానికి , ప్రజల దృష్టి మరల్చడానికి రేవంత్ రెడ్డి ఇలాంటి నాటకాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని జోశ్యం చెప్పారు. ఫార్ములా ఈ రేస్ హైదరాబాద్ లో పెట్టడం వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని, రూ. 700 కోట్ల రూపాయలు రాష్ట్రానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో హైడ్ర తో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బ తిన్నదని అన్నారు. రేవంత్ రెడ్డి అనాలోచిత చర్యల వల్ల హైదరాబాదులో పెట్టుబడి పెట్టడానికి ఎవరు ముందుకు వస్తలేరని,చంద్రబాబు డైరెక్షన్లోనే తెలంగాణలో పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎలక్షన్ జరిగితే కాంగ్రెస్ పార్టీని ఓడించి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేవలం ఒక సంవత్సరంలోనే రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేయడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని, రేవంత్ రెడ్డి చర్యల వల్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న కొద్దిపాటి ఇమేజ్ దేశ స్థాయిలో పడిపోతుందని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు సైతం ఈ రేసులో పాల్గొన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న కక్ష్య పూరిత చర్యలకు ప్రపంచ స్థాయిలో తెలంగాణ పరువు పోతుందని అన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనము

**సూర్య కమ్మర్పల్లి**



రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలతో అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హొంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని, కేంద్ర మంత్రి పదవికి ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు న్యాయవాది సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతు పాపాలు చేసేవాళ్లే పుణ్యాల కోసం ఆలోచిస్తారు, దేశం, ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ గురుంచి ఆలోచించేవాళ్ళు అంబేద్కర్ గారి నామాన్నే జపిస్తారు,భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 326 వల్లనే దేశ ప్రజలు ఓటు హక్కు ద్వారా మిమ్మల్ని ఎన్నుకొని చట్టసభలోకి పంపారు,రాజ్యాంగ ద్వారానే మీరు మంత్రి పదవి పొంది దేశాన్నిపాలిస్తున్నారు ,అలాంటి ఉత్తమమైన రాజ్యాంగన్నీ దేశానికి అంకితం చేసిన మహనీయులు,అలాగే దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం కల్పించి సమ సమాజం నిర్మాణం కోసం జీవితాంతం కృషిచేసిన అంబెడ్కర్ గారిని అవమనపరిచేలా అవహేళన చేసిన మాట్లాడిన కేంద్ర హొంమంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని హొం మంత్రి, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల అంబెద్కర్ యువజన సంగం కార్యదర్శి మేకల శ్రీకాంత్, క్రియాశీల కార్యవర్గ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ పాలేపు చిన్న గంగారాం,కొంటికంటి నరేంధర్, బండి అంజనేయులు సంజయ్, వినయ్,విభిది అనీల్,బెజగం గంగాధర్, సతీష్,నిలకంతం ,మధుకర్,,రాము,గంగాధర్, పాల్గొన్నారు..

# విద్యార్థుల్లో గణిత భయాన్ని పోగొట్టాలి

**- ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ఉండాలి**

**- మండల పిఆర్టియు అధ్యక్షుడు పట్లోల శ్రీనివాస్‌కు శాలువాతో సన్మానం చేసిన రాష్ట్ర గణిత గౌరవ అధ్యక్షుడు టి.శ్రీనివాస్**

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిలో యు పి లెవల్ గణిత కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాల మండల విద్యాధికారులు- ఏ వెంకటేశం,భాస్కర్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు- వి. వెంకటేశ్వరరావు గణిత ఉపాధ్యాయులందరుపాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా ఎంఈఓ ఏ.వెంకటేశం మాట్లా డుతూ విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని తొలగించాలని,సరళమైన పద్ధతిలో బోధన చేస్తు ,వారిని గణితం పట్ల ఆకర్షితులయ్యేలా చూడాలని సూచించారు. గణిత ఫోరం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు. టి శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిలా ఉంటూ, భవిష్యత్తులో, పోటీ పరీక్షలకు ,సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రమోషన్ ద్వారా. డి యస్ సి-2024 ద్వారా ,ఎంపికైన ఉపాధ్యాయులందరిని టీ ఏమ్ ఎఫ్ ద్వారా సన్మానించారు.ఈ సమావేశం లో యం ఈవో- ఏ వెంకటేశం, కాంప్లెక్స్ యచ్ వి.వెంకటేశ్వం రావు,టీయంఎఫ్ రాష్ట్ర గౌరవా ధ్యక్షులు టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు- వేణుగోపాల్,జిల్లా సెక్రటరీ-నరేందర్, టీ ,యం ఎఫ్,ఎల్లారెడ్డి ఉపాధ్యాయులు- పిసిద్దిరామాగౌడ్, ఎన్. యాదయ్య, ఏ సాయిలు, యం ఏ ముఖీద్, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే డ్వాక్రా సంఘాల్లో చేరాలి

**- జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్.**

**సూర్య నాగిరెడ్డిపేట్**



మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే డ్వాక్రా సంఘాల్లో చేరాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్ కోరారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఇప్పటివరకు డ్వక్రా సంఘాల్లో లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలని, డ్వాక్రా సంఘాల ప్రాముఖ్యతను, వాటి లాభాలను మహిళలకు వివరించాలని ఆయన ఐకేపీ సిబ్బందిని కోరారు. మండలంలో ఉన్న మహిళా సభ్యులు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్నవారందరూ తప్పనిసరిగా సంఘాల్లో ఉండేలా కృషి చేయాలన్నారు.సంఘాల్లో ఉంటే ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చెందుతారని తెలిపారు. డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలు వివిధ రకాల రుణాలు పొంది ఆదాయ కార్యక్రమాలు చేపట్టవచ్చు అని చెప్పారు. డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంక్ ద్వారా తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి పశువులు, నాటుకోళ్ల పెంపకం, చేపల పెంపకం తదితర పథకాల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలో 750 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని అందులో 7900 మంది సభ్యులునట్టు స్థానిక ఏపిఎం జగదీష్ కుమార్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 - 25 లో ఇప్పటివరకు 220 సంఘాలకు 30 కోట్ల రూపాయలు రుణాలు అందజేసినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత , ఎపిఎం జగదీష్ కుమార్, సీసీ లు, అకౌంటెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొందుర్తి గ్రామ సంఘని పర్యవేక్షించిన డీపీఎం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని పొందుర్తి గ్రామ సంఘన్ని డీపీఎం రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా భగత్ ఎంపీఎస్ 20 లక్షలు, సాయికృప ఎంపీఎస్ 20 లక్షలు, శాంతి 14 లక్షలు, సిరివెన్నల 7 లక్షలు చొప్పున మొత్తం 4 సంఘాలకు 61 లక్షలు హెల్ప్ మోటివేషన్ కోసం అందించారు.వీటిని ఆదాయం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించగా, లోన్ భీమా, ప్రమాద భీమా వివరాలను వివరించారు. మైక్రోఫైనాన్స్ లోన్లు తీసుకోవడం వల్ల నష్టాలు కలగవచ్చని, అవసరమైతే శ్రీనిధి విఓ ద్వారా లోన్ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి సంఘ సభ్యులు, సీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం రవి

**సూర్య, భీమ్‌గల్**

భీమ్‌గల్ బి.ఆర్.ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు నీలం రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతోబీఆర్ఎస్ యూత్ నాయకులు నరేష్, రాజు, సీహెచ్ రాకేష్, బిట్టు,సురేష్, మహేష్, మజ్జు, అక్రం మరికొంత మంది ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వములో ప్రజాపాలనలో, ప్రజాసేవలో పాలుపంచుకోవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, టౌన్ అధ్యక్షుడు నర్సయ్య,కన్నె సురేందర్,మల్లెల లక్ష్మణ్, అనంతరావ్, , సాయిబాబా,పల్లె శేఖర్, కోరాడి లింబాద్రి, పొల్సాని రంజిత్ ,ఇక్రంకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రం బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య రెంజల్**

మండలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలం కళాశాలలో రసాయన శాస్త్రం బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అర్షియా నజమా తెలిపారు. మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రసాయన శాస్త్రం బోధించేందుకై ఆసక్తి గల వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎమ్మెస్సీ ( కెమిస్ట్రీ ) మరియు బీఈడీ కలిగిన వారు పూర్తి బయోడేటా, ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.